తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం,25.04.2024
పేజీలు : 08

# నేడు బండి నామినేషన్

- హాజరుకానున్న గుజరాత్ సీఎం, పార్టీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- ఎస్సారార్ కాలేజీ నుండి భారీ ఎత్తున ర్యాలీకి సిద్ధమైన బీజేపీ శ్రేణులు.
- టవర్ సర్కిల్ వద్ద ప్రసంగించనున్న సీఎం, కిషన్ రెడ్డి, బండి సంజయ్.
- బండి సంజయ్ సమక్షంలో భారీ ఎత్తున బీజేపీలో చేరికలు

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :** బీజేపీ జాతీయ ప్రధాన కార్య దర్శి బండి సంజయ్ నేడు ఉద యం 11.30 గంటలకు కరీం నగర్ ఎంపీ అభ్యర్థిగా నామినే షన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్య మంత్రి భూపేంద్ర రజనీకాంత్ భాయ్ పటేల్, కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో కరీంన గర్ లోని ఎస్సారార్ కాలేజీ నుండి రాజీవ్ చౌక్ మీదుగా టవర్ సర్కిల్ మీదుగా కట్ట రాంపూర్, బస్టాండ్, గీతా భవన్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించేందుకు బీజేపీ శ్రేణు లు సిద్ధమయ్యాయి. గుజరాత్ సీఎంతోపాటు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎస్సారార్ కాలేజీ నుండి ర్యాలీలో పాల్గొంటారు. టవర్ సర్కిల్ వద్ద ర్యాలీని ఉద్దేశించి ఈ ముగ్గురు నేతలు ప్రసంగిస్తారు. అనంతరం గుజరాత్ సీఎం, కిషన్ రెడ్డితో కలిసి జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి నామినేషన్ ను దాఖలు చేస్తారు. నామినేషన్ కార్యక్రమం అనంతరం బండి సంజయ్ తిరిగి ర్యాలీలో పాల్గొంటారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ నేడు ఉదయం 7 గంటలకు గుజరాత్ నుండి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ లోని బేగంపేటకు రానున్నారు. అక్కడి నుండి నేరుగా హెలికాప్టర్ లో 10 గంటలకు కరీంనగర్ లోని స్పోర్ట్స్ స్కూల్ కు చేరుకుంటారు. పార్టీ కరీంనగర్, రాజన్న జిల్లాల అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, మీసాల చంద్రయ్య

మిగతా 2లో..



# రక్షణతో కూడిన ఉత్పత్తి

- భారీ యంత్రాల పని గంటలు పెంచుకోవాలి
- ఆర్జీ-2 ఏరియా ఓసిపి-3లో పర్యటించిన డైరెక్టర్ ఎన్.బలరాం



**యైటింక్లయిన్ కాలనీ (జనంసాక్షి) :** సంస్థలోని భారీ యంత్రాల పని గంటలు, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం అన్నారు. బుధవారం ఓసిపి-3లో గుత్తేదారు పనులు నిర్వహి స్తున్న ఆర్వీఆర్ కంపెనీ వర్క్ షాప్ ను సంద ర్శించి, బొగ్గు అవసరాల దృష్ట్యా గుత్తేదారుకు కేటాయించిన ఓవర్ బర్డన్ తొల గింపు పనులు వేగవంతం చేయాలనీ, అందుకు తగిన విధంగా వాహనాలను, యంత్రాలను అందుబాటులో ఉంచుకొని పూర్తి పని గంటలు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. ఆనంతరం వారు కోల్ బెంచ్ లో బొగ్గు ఉత్పత్తిని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. కృషి భవన్ నందు షావేల్స్ అండ్ డ్రిల్ సెక్షన్, బేస్ వర్క్ షాప్ లో కలియ తిరిగి, అక్కడ పని చేస్తున్న ఉద్యోగులతో మాట్లాడి వారి నుండి మెరుగైన బొగ్గు ఉత్పత్తికి సల హాలు, సూచనలు తీసుకున్నారు. సంస్థ స్థితి గతులను, లక్ష్యాలను వివరించి వాటిని చేరుకోవడానికి ఉద్యోగులు కృషి చేయాలన్నారు. కృషి భవన్ నందు ఉన్న క్యాటీన్ ను పరిశీలించి ఉద్యోగులతో కలిసి టిఫిన్ చేశారు. అక్కడ పని చేస్తున్న ఉద్యోగులతో మాట్లాడి వారికి కాలవలసిన వసతి సదుపాయాలను అడిగి తెలుసుకొని, వెంటనే వాటిని పూర్తి చేసే విధంగా అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్య నారాయణ, ప్రాజెక్ట్ అధికారి ఎస్.మధుసూదన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డిజిఎం (వర్కషాప్) ఎర్రన్న, డిజిఎం పర్సనల్ జి.రాజేంద్ర ప్రసాద్,గని మేనేజర్ డి.రమేశ్, సర్వే అధికారి నర్సింగారావ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఇతర అధికారులు ఉన్నారు.

**ఓసిపి-3లో విస్తృత పర్యటన**

ఆర్జీ-2 ఏరియా ఓసిపి-3లో ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం అధికారులతో కలిసి

మిగతా 2లో..

# ఎన్నికల సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి

**ఎస్పీ అఖిల్ మహాజన్**

**రుద్రంగి (జనంసాక్షి):**రుద్రంగి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ గురువారంఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించి, పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసారు.ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ....పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి

మిగతా 2లో..



## జంతువుల కోసం ఏర్పాటు చేసిన
# విద్యుత్ తీగ తగలి రైతు మృతి



**మంథని(జనంసాక్షి):** అడవి జంతువుల కోసం ఏర్పాటు చేసిన కరెంటు తీగలకు యు వరైతు నిండు ప్రాణాలు గాలిలో కలిసి పోయిన ఘటన పెద్దపల్లి జిల్లా మంథని మం డలం బిట్టుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బిట్టు పల్లి గ్రామానికి చెందిన కృష్ణ ( 35), అదే గ్రామానికి చెందిన తోట మల్లయ్య మంగళవారం రాత్రి వారి వ్యవసాయ పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా అడవి జంతువుల వేట కొరకు ఏర్పాటు చేసిన కరెంటు వైర్ కి జెట్టి కృష్ణ కాలు తగలగా కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే చనిపో యాడు. అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా అడవి జం తువుల కొరకు కరెంటు తీగలు పెడితే వారిపై చట్టరీత్య చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే..

ఓడేడ్‌లో మానే బ్రిడ్జీ కూలిపోయింది • ప్రాథమిక నిర్ధారణకు వచ్చిన ఆర్&బి సి ఈ

**ముత్తారం(జనంసాక్షి):**గత రెండు రోజుల క్రితం రాత్రి సమయంలో సంబవించిన ఈదురు గాలుల బీభత్సానికి నేల కూలిన పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామం - జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్భిర్లపల్లి గ్రామాల మధ్య మానేరుపై నిర్మాణంలో ఉన్న వంతెన ఇటీవల నేల కూలిన విషయం విధితమే. ఈ ప్రమాదంపై ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ (సిఈ) మోహన్ నాయక్ ఉన్నతాధికారులతో బుధవారం సందర్శించి, ప్రమాదం జరిగిన తీరుపై పరిశీలించారు. వంతెన నిర్మాణం భాగంగా పిల్లర్ల గిర్డర్లు ఏర్పాటు చేసే క్రమంలో గిర్డర్ల కింద చెక్కలను కాంట్రాక్టర్ ఏర్పాటు చేశారని, అయితే దీనికి నెల కాలపరిమితి ఉంచే ఆ చెక్కలను తొ లగించి పూర్తి స్థాయి బిగించాల్సి ఉండగా, ఏళ్ల తరబడి అలాగే ఉండటంతో చెక్కలు చెదలు వచ్చి పిల్లర్లపై ఉన్న గిర్డర్లు నేల కూలాయని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగానే ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా అంఛనా వేసినట్లు తెలిపారు. అంతేగాకుండా మొత్తం వంతెన నిర్మాణంలో 120 గిర్డర్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా, 58 గిర్డర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం మూడు గిర్టర్లు నేల కూలాయని, మిగిత గిర్డర్ల కింద కూడా ఇలాం టి చెక్కల ఏర్పాటుతోనే ఉన్నాయని, వాటిని తక్షణమే తొలగించి, పూర్తి స్థాయి బిగించాలని కాంట్రాక్టర్కు



ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అంతే గాకుండా క్వాలిటీ ఎలాంటి తప్పున్న శాఖపరమైన చర్యలుంటాయని, అవసరమైతే క్రిమినల్ కేసులు ఉంటాయని, అంతేగాకుండా సదరు కాంట్రాక్టర్ వేరే చోట పని చేస్తుండగా, అక్కడ నిధులు నుంచి దీనికి జరిగిన నష్టాన్ని వసూలు చేస్తామని హెచ్చరించారు. నాణ్యత లోపాలు ఉంటే ఆ సమయం లో ఇక్కడ విధులు నిర్వహించి, వేరేచోట ట్రాన్సఫర్ అయిన వారిపై కూడా చర్యలు ఉంటాయని తెలిపారు. సాయి కన్స్ట్రక్షన్ వారు ఇప్పటివరకు చేసి న పనిలో 43 శాతం పనులు పూర్తి చేశారని, పనులకు సంబంధించి 21 కోట్ల పేమెంట్ చేయడం జరిగిందని తెలిపారు. రెండు సంవత్సరాల్లో పూ ర్తి చేయవలసిన పనిని సరైన సమయంలో పూర్తి చేయకపోవడంతో జనవరిలో టర్నెట్ చేసి, కంపెనీకి సంబంధించిన 1.6 కోట్ల

మిగతా 2లో..

# బీజేపీకి బుద్ధి చెప్పాలి

ఎన్నికలప్పుడే మార్నింగ్ వాకుల పేరిట నాన్ లోకల్ అభ్యర్థులు వస్తారు

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడ (జనంసాక్షి):**పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు.ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న బిజెపి పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.బుధవారం వేములవాడ పట్టణంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో మొదటి విడత పూర్తి కాగానే ప్రజానాడి భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఉందని తెలియగానే భారతదేశ ప్రధానమంత్రి హోదాలో నరేంద్ర మోడీ మాట్లాడే మాటలు గమనిస్తే ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన చట్ట ప్రకారమే మన నిధులను,విధులను తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిసి భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ప్రధాన మంత్రి హోదాలో ఉన్నటువంటి వారు మొదటి దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రజలు నాడీ భారతీయ

మిగతా 2లో..





## కరీంనగర్ పాల డైరీ ఆధ్వర్యంలో పుస్తేమట్టెల పంపిణీ

**బోయినిపల్లి(జనంసాక్షి):**కరీంనగర్ పాల డైరీ ఆధ్వర్యంలో పుస్తేమట్టేలు పంపిణీ చేశారు. బోయినిపల్లి మండలం స్తంభంపల్లి శివారు లోని చంద్రగిరి గ్రామానికి చెందిన కన్నం తిరుపతి- పద్మ అనే రైతు కూతురు ప్రియాంక వివా హానికి కరీంనగర్ పాల డైరీ వారి ఆధ్వర్యంలో పుస్తె మట్టేలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల రైతు కుటుంబంలోని ఆడపిల్ల పెళ్ళికి పుస్తే మట్టేలు పంపిణీ చేయడం ఆనవాయితీ అని వారు అన్నారు. పాల ఉత్పత్తిదారుల రైతు కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. మేనేజర్ గుంటి రవీందర్, సూపర్వైజర్ కట్ట తిరుపతి, గ్రామ అధ్యక్షులు ఎర్రం నర్స య్య, సెక్రటరీ పోరెడ్డి మల్లారెడ్డి, సభ్యులు ముచ్చే లింగారెడ్డి, ముచ్చే మధుకర్, ఎర్రం మల్లారెడ్డి తదితరులు ఉన్నారు

## అంబలి కేంద్రం ఏర్పాటు అభినందనీయం

– ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**కమాన్‌పూర్(జనంసాక్షి):** మండు వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ శివసేన వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. ఇందులో భాగంగా తన చేతుల మీదుగా స్థానికులకు అంబలి పంపిణీ చేశారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తి

ఆర్జీ-2 ఏరియాలో విస్తృతంగా బుధవారం పర్యటించారు.వారు ముందుగా ఓసిపి-3లో గుత్తేదారు పనులు నిర్వహిస్తున్న ఆర్వీఆర్ కంపెనీ వర్క్ షాప్‌ను సంధర్శించి, బొగ్గు అవసరాల దృష్ట్యా గుత్తేదారుకు కేటాయించిన ఓవర్ బర్డన్ తొలగింపు పనులు వేగవంతం చేయాలనీ, అందుకు తగిన విధంగా వాహనాలను, యంత్రాలను అందుబాటులో ఉంచుకొని పూర్తి పని గంటలు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం అన్నారు.అనంతరం వారు కోల్ బెంచ్ లో బొగ్గు ఉత్పత్తి ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఓసిపి 3 కృషి భవన్ నందు షావేల్స్ అండ్ డ్రిల్ సెక్షన్, బేస్ వర్క్‌షాప్‌లో కలియ తిరిగి, అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులతో మాట్లాడి వారి నుండి మెరుగైన బొగ్గు ఉత్పత్తికి సలహాలు, సూచనలు తీసుకున్నారు. సంస్థ యొక్క స్థితి గతులను, లక్ష్యాలను వివరించి వాటిని చేరుకోవడానికి ఉద్యోగులు కృషి చేయాలనీ వారు అన్నారు.అక్కడ నుండి ఓసిపి-3 కృషి భవన్ నందు ఉన్న క్యాటీన్ ను పరిశీలించి ఉద్యోగులతో కలిసి టిఫిన్ చేశారు. అక్కడ పని చేస్తున్న ఉద్యోగులతో మాట్లాడి వారికి కాలవలసిన వసతి సదుపాయాలను అడిగి తెలుసుకొని, వెంటనే వాటిని పూర్తి చేసే విధంగా అధికారులను అధేశించారు. జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ, ప్రాజెక్ట్ అధికారి ఎస్.మధు సూదన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్, గని మేనేజర్ డి.రమేశ్, సర్వే అధికారి నర్సింగారావ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్‌మహమ్మద్, ఓసిపి-3కి సంబంధించిన ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# కాంట్రాక్టర్ తప్పిదంతో కూలితే బీఆర్ఎస్‌ను బదనాం చేస్తున్నారు

50 ఏళ్లు పాలించిన గత ప్రభుత్వాలు ఎందుకు వంతెన మంజూరు చేయలేదు

కమిషన్లు తీసుకున్న నాయకులే విమర్శించడం విడ్డూరం: బిఆర్ఎస్ నాయకుడు పాపారావు.

ముత్తారం (జనంసాక్షి ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధుకర్ ఎన్నికైన కొన్ని నెలల తరువాత 2016 సంవత్సరంలో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు మానేరు పైన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు మొదలు పెట్టడం జరిగిందని ఒక సంవత్సరం కాలం పాటు పనులు చురుగ్గా జరిగిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నేటి వరకు పనులు జరగకపోవడమే వంతెన గార్డర్లు ఒకవైపు వంగి సోమవారం రాత్రి కూలిపోవడానికి ప్రధాన అయితే బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సరి కాదని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎరవెల్లి పాపారావు అన్నారు. బుధవారం ముత్తారం మండలంలోని ఓడేడు మానేరు వంతెన వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాపారావు మాట్లాడారు. కాంగ్రెస్, టీడీపీలు 50 సంవత్సరాలుగా పాలిం చినప్పుడు వంతెన నిర్మాణాలు చేపట్టాలని ఎందుకు సోయి లేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 2016 సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కరీంన గర్ జిల్లాలను అనుసంధానం చేసేందుకు వెంటనే వం తెన నిర్మాణానికి



ఆగస్టు నెలలో నిధులు మంజూరు చేసి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారం భించడం జరిగిందని కానీ సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే పనులు ఏళ్ల తరబడి చేయకపోవడంతోటే వంతెన సపోర్టు వంగి గార్డర్లు కూలిపోవడం జరిగిందే తప్ప దీనికి బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పేమైనా ఉందా అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకుడు ఎమ్మెల్యే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరి ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ తప్పు చేసినట్టుగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, నరెడ్ల రమేష్, పూదరి మహేం దర్, డాక్టర్ షేర్ స్వామి, దాసరి రవీందర్ గౌడ్,నాగుల గణేష్, నరెడ్ల సంపత్, దాసరి లాలయ్య గౌడ్, ఇల్లందుల శ్రీరాములు గౌడ్, తోపాటు ఉన్నారు.

## ఎన్నికల సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి

బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని బ్లూకోట్స్ టీమ్‌లు 24 గంటలపాటు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని,విలేజ్ పోలీస్ అధికారులు తరచు తమకు కేటాయించిన గ్రామాల్లో పర్యటిస్తూ సమగ్ర సమాచారాన్ని సేకరించాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులంతా , నిస్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను ప్రతి ఒక్కరు విధిగా పర్యటిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు.స్టేషన్ పరిధిలోగల సమస్యాత్మక , సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. ఎస్పీ వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ అశోక్ సిబ్బంది ఉన్నారు.లోక్ సభ ఎన్నికల సందర్భంగా రుద్రంగి పోలీస్ స్టేషన్ మానాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు, వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎస్పీ వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ అశోక్ ,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

## నేడు బండి నామినేషన్

తదితరులు వీరికి స్వాగతం పలుకుతారు. అనంతరం కిషన్ రెడ్డితో కలిసి సీఎం ఎస్సారార్ కళాశాల మైదానం వద్దకు చేరుకుంటారు. అనంతరం ఓపెన్ టాప్ జీప్ లో బండి సంజయ్, కిషన్ రెడ్డితో కలిసి బైక్ ర్యాలీలో రాజీవ్ చౌక్ మీదుగా టవర్ సర్కిల్ వద్దకు చేరుకుంటారు. అక్కడికి చేరుకున్న కార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం కరీంనగర్ లోనే మధ్యాహ్నం లంచ్ చేసి 1.30 గంటలకు తిరిగి నాగర్ కర్నూలు వెళతారు. అక్కడ బీజపీ అభ్యర్థి తరపున నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొని తిరిగి గుజరాత్ వెళతారు.

**బీజేపీలో భారీ చేరికలు?**

మరోవైపు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వివిధ పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు ప్రతిరోజు పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారు. అందులో భాగంగా బుధవారం రోజన వేములవాడ రూరల్ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోపు బాలరాజు ఆధ్వర్వంలో వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాయలంలో బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారందరికీ కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గుర్రాల వెంకట్ సహా పలువురు బీజేపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంపును పట్టుకొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**ముత్తారం (జనంసాక్షి):**రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ మంథని ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖమ్మంపల్లి గ్రామ శివారు ప్రాంతం వద్ద ఇసుక డంప్ చేసి, నిలువ చేశారన్న నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. సుమారు 60 టాక్టర్ల ఇ సుక నిలువ ఉంచిన డంపును గుర్తించారు. తదుపరి విచారణ నిమిత్తం టాస్క్ ఫోర్స్ పోలీ



సులు ముత్తారం పోలీస్ వారికి సమాచారం అందించి, వారికీ అప్పగించగా, ముత్తారం పోలీస్ కేస్ నమోదు చేసి మండల మేజిస్ట్ అధికారులకు అప్పగించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల

**ఇబ్రహింపట్నం(జనంసాక్షి):**ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయ దుందుబిని మోగించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000 కి గాను పి.అనన్య 970 మార్కులతో ప్రథమ స్థానం , ద్వితీయ స్థానంలో ఏ. రుషిక 961 , బైపిసి ద్వితీయ సంవత్సరంలో డి .చందన 945 మార్కులతో ప్రథమ స్థానంలో , వా. హారిక 937 తో ద్వితీయ స్థానం సాధించారు. సీఈసీ ద్వితీయ సంవత్సరంలో 1000 కి గాను ప్రథమ స్థానంలో టి. శ్రీయ 911, ద్వితీయ స్థానంలో బి. నికిత 876 సాధించారు. హెచ్ ఈ సి ద్వితీయ సంవత్సరంలో 1000కి గాను ఎం.డి ఇర్ఫాన్ 874 మార్కులతో ప్రథమ స్థానం సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ లో ఏ. సౌజన్య 470 కి గాను 453 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా , ఏ .రజిత 445 మార్కులతో ద్వితీయ స్థానంలో , బైపిసి లో 440 మార్కులకు గాను పి.సింధు 423 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా , ద్వితీయ స్థానంలో ఎస్. ధరణి 380 మార్కులు సాధించారు. సిఈసి మొదటి సం లో 500 మార్కులకు గాను గంగోత్రి 421మార్కులతో ప్రథమ స్థానం సాధించగా , ద్వితీయ స్థానంలో టి .వర్షిని 362 సాధించారు.హెచ్ ఈ సి ప్రథమ సంవత్సరంలో 500 మార్కులకు గాను వరుణ్ 340 మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలను అందించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఏ.సంజీవ్ మరియు అధ్యాపకులు అభినందించారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే..

డిపాజిట్ని రికవరీ చేశామని తెలిపారు. చేసిన పనులకు కంపెనీ ప్రభుత్వం 60లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. అనుకున్న నిధులతో పనులు పూర్తి ఎ స్థాయిలో జరగని కారణంగా దాని బడ్జెట్ను 63 కోట్లకు పెంచడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం కోడ్ ఉన్నందువల్ల పనులు పెండింగ్లోప డ్డా యని చెప్పారు. ఎన్నికల కోడ్ అయిపోయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఆయన వెంట ఎస్ఇ చందర్ సింగ్, ఇఇ రాములు, డిఇ జాఫర్, ఎఇ జావిద్ ఉన్నారు.

## బిజెపీకి బుద్ధి చెప్పాలి

జనత వ్యతిరేకంగా ఉందని తెలిసిన తర్వాత బాగోద్వేగంతోని ధనాన్ని ఒకే వర్గానికి పంచుతారని చెప్పే మాటలు కానీ, తాళిబొట్లను కూడా అమ్ముతారని ఒక భావోద్వేగాన్ని ప్రజల్లో తీసుకుపోవడం చూస్తే నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదే, ఇండియా కూటమిదే అన్నారు..గతంలో మతం పేరిట, పుల్వామా ఘటన పేరిట ఎన్నికలకు ముందే పాకిస్తాన్ కి వెళ్లి ఉగ్రవాదులను మట్టు పెట్టినమని ఒక భావోద్వేగాన్ని తీసుకొని అధికారంలోకి రావాలని రెండుసార్లు వారు సాధించారని కానీ మూడోసారి ప్రజలు వారి నిజస్వరూపాన్ని గమనించారన్నారు.తెలంగాణ భావోద్వేగం పేరిట బీఆర్ఎస్ పార్టీ ,రైతుబంధు, పెన్షన్ పేరిట రెండవసారి తెలంగాణలో గెలిచిన బిఆర్ఎస్ పార్టీ నిజస్వరూపాన్ని గత పది సంవత్సరాల పాలనను చూసి ఏ విధంగా అయితే ప్రజలు పక్కన పెట్టారో, దేశంలో కూడా బీజేపీ పార్టీని పక్కన పెడతారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు దాడి మల్లేశం యాదవ్, అంబడి చందు యాదవ్, మేండే రాజు, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

**సుల్తానాబాద్,ఏప్రిల్ 24(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామానికి చెందిన లయన్ వలస నిలయ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 జీ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 200 మంది కి పైగా అవసరార్థులకు అల్పాహార భోజనాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొనగా వలస నీలయ్యను ఘనంగా సన్మానించారు.



# బోనం ఎత్తుకున్న నేతలు

### కనుకులలో ఘనంగా భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం



**సుల్తానాబాద్,ఏప్రిల్ 24(జనంసాక్షి) :** మండలంలోని కనుకుల గ్రామంలో శ్రీశ్రీశ్రీ భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. అందులో భాగంగానే పోచమ్మ బోనాలలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని బోనం ఎత్తుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓదెల మండల జిల్లా పరిషత్ సభ్యులు బి ఆం ఎస్ పార్టీ నాయకులు గంట రాములు యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల ఫౌండే షన్ వ్యవస్థాపక అధ్యక్షులు నల్ల మనోహర్ రెడ్డి, మాజీ ఉమ్మడి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు మీసా అర్జున్ రావు తో పాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచమ్మ దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోల్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్

### చెత్తను తొలగించిన మున్సిపల్ సిబ్బంది



**సుల్తానాబాద్,ఏప్రిల్ 24(జనంసాక్షి) :** పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యం వద్దు, నిత్యం చెత్తను తొలగించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని,మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ పేర్కొన్నా రు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు శాస్త్రినగర్ లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ కాలనీవాసులు తమ కాలనీలకు వచ్చే చెత్త వాహనాలకు చెత్తను అందించాలని రోడ్లపై మురుగు కాలువల్లో పడవేయకుండా, కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా ఎలాంటి రుగ్మతలు దరి చేరవని, కాలనీలు చెత్త రహిత కాలనీలుగా మారి పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.మున్సిపల్ సిబ్బంది నిత్యం కాలనీలలో రోడ్లపై చెత్త లేకుండా శుభ్రపరచాలని నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని అన్నారు .కమిషనర్ వెంట వార్డ్ ఆఫీసర్ నాగరాజు, సానిటరీ సూపర్వైజర్ రాజు, మున్సిపల్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీవాణి జూనియర్ కళాశాల ప్రభంజనం




**సుల్తానాబాద్,ఏప్రిల్ 24(జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం శ్రీవాణి జూనియర్ కళాశాలలో చదువుతున్న ఎంపీసీ బైపీసీ సిఇసి విద్యార్థులు విద్యా ర్థులు ప్రభంజనం సృష్టిం చారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో సిహెచ్ శివకుమార్ 465/470 మార్కులు సాధించి స్టేట్ ఫోర్త్ ర్యాంకు, నేహా వర్మ 462/470, నజ్మీన్ 430/440, నిదాఖానం419/440, సమ్రిన్ 478/500, వీర్ల లక్ష్మీ ప్రసన్న 462/500, అవినాష్ 951/1000, సబిహా 941/1000, కిజర్ 939/1000, ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించారు. వీరిని శ్రీవాణి జూనియర్ కళాశాల చైర్మన్ రేకులపల్లి విజయ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక్, డైరెక్టర్ రేకులపల్లి సుష్మ, ప్రిన్సిపల్స్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్ గౌడ్ ,అధ్యాపక బృందం సిబ్బంది అభినందించారు.

# ఇసుక క్వారీల అనుమతులు రద్దు అయ్యేంతవరకు ఆందోళన ఆగదు

### అఖిలపక్ష కమిటీ నాయకుల హెచ్చరిక

### ప్రభుత్వం స్పందించి ఇసుక క్వారీల అనుమతులు రద్దు చేయాలి



**సుల్తానాబాద్,ఏప్రిల్ 24(జనంసాక్షి) :** గత ప్రభుత్వం ఇచ్చిన 18 ఇసుక క్వారీల అనుమ తుల ను వెంటనే రద్దు చేయకపోతే తమ యొక్క ఆందోళన ఆగదని అఖిలపక్ష కమిటీ నాయకులు హెచ్చరించారు. మండలంలోని గట్టపల్లి మానేరు పరివాహక ప్రాంతంలో ఇసుక క్వారీల అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గత 19 రోజులుగా అఖిలపక్ష కమిటీ నేతలు దన్నాయక్ దామోదర్ రావు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా గత ప్రభుత్వం ఇచ్చిన ఇసుక క్వారీల అనుమతుల వల్ల ప్రజలకు త్రాగునీరు సాగు నీరు దొరికే పరిస్థితి లేకుండా పోయిందని, భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మానేరు పరివాహక ప్రాం తాలలో ఇసుక క్వారీల పేరుతో ఇష్టారాజ్యంగా అక్రమంగా రాత్రి ంబవల్లు ఇసుకను తోడేసారని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబ ంధిత అధికారులు జిల్లా కలెక్టర్ స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి ఇచ్చిన 18 ఇసుక క్వారీల అనుమతులను వెంటనే రద్దు చేయాలని వారు కోరారు . లేనియెడల ఇసుక క్వారీలను రద్దు చేసేంతవరకు ఆందోళన ఆగదని హెచ్చరించారు. ఈ ఎంపిటిసి సభ్యులు శీలం శంకర్, మాజీ సర్పంచులు కోడి కనకయ్య, నల్లవెల్లి ప్రభాకర్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, రాజారాం తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆదర్శం ఆ దంపతులు గోశాల షెడ్డు నిర్మాణానికి 50వేల రూపాయల సహాయం అందజేత



**సుల్తానాబాద్,ఏప్రిల్ 24(జనంసాక్షి) :** ఆదర్శం ఆ దంపతులు సహాయం చేయటంలో వారికి ఎవరు సాటిరారు సుల్తానాబాద్ పట్టణా నికి చెందినసామాజిక కార్యకర్తలు ఆదర్శ దంపతులుఅల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ పట్టణంలోని మార్కండేయ కాలనీ పెరిగిద్ద హనుమాన్ దేవాలయం వద్ద గల శ్రీ ధర్మశాస్త్ర గోశాల కు షెడ్డు నిర్మాణం కోసమై గాంధీనగర్ కు చెందిన రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయులు సామాజిక కార్యకర్తలు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు షెడ్డు నిర్మా ణం కొరకు50వేల రూపాయలు నగదు అందించడం జరిగినది.ఈ సందర్భంగా అల్లం సత్యనారాయణ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆవులు ఎండలో షెడ్డు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నా యని, మా దృష్టికి గోశాల నిర్వాహకులు తీసుకురాగానే షెడ్డు నిర్మాణం కోసంమా వంతుగా 50వేల రూపాయలు విరాళంగా అందజేయడం జరిగిందని స్పష్టం చేశారు.గోమాతలో 33 వేల దేవతలు కొలువుతీరి ఉంటారని గోమాతను పూజిస్తే సర్వ దేవతలను పూజించినట్టేనని సుల్తానాబాద్ పట్టణంలో ఈ గోశాల ఉండడం చాలా అదృష్టమని అన్నారు.ఆ గోవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందని షెడ్డు నిర్మాణానికి తమ వంతుగా ఎంతో అంత సహాయ సహకారాలు ఆ గోమాత ఆశీస్సులు పొందుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర గోశాల వ్యవస్థాపక అధ్యక్షులు బండారి సూర్యం యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ - పెద్దిరాజుల కళ్యాణం

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 24, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ముదిరాజ సంఘం అధ్యక్షులు దేశ్‌పాండీ ఆంజనేయులు, రవిల ఆధ్వర్యంలో బుధవారం శ్రీపెద్దమ్మ దేవాలయంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ పురోహితులు రాచర్ల కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో పెద్దమ్మ పెద్దిరాజుల అలంకరణ, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం నుండి శ్రీ పెద్దమ్మ దేవాలయం వరకు 200 మంది మహిళలు పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. దారి పొడువునా పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణోత్సవాన్ని ముదిరాజ్ కుల సంఘాల రాష్ట్ర ప్రతినిధి పర్ష హనుమండ్లు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్‌రెడ్డి, మేగి నర్సయ్య, గండికోట రవి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు శ్యామ మంజుల, బిఆర్ఎస్ నాయకులు పర్శరాములు గౌడ్, ముదిరాజ్ కుల సంఘాల ప్రతినిధులు, యూత్ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## తాటి చెట్టుపై నుండి పడి మృతిచెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 24, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన భీమరి దేవయ్య (55) తాటి చెట్టుపై నుండి క్రింద పడి మృతి చెందగా ఆ కుటుంబానికి బుధవారం జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు ఆర్థిక సహాయం చేశారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన భీమరి దేవయ్య పది రోజుల క్రితం తాటి చెట్టు ఎక్కి ముంజలు కొట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి మృతిచెందాడు. ఈ విషయాన్ని తిమ్మాపూర్ బిఆర్ఎస్ నాయకులు జడ్పిటిసి లక్ష్మణ్‌రావుకు సమాచారం ఇవ్వగా జడ్పిటిసి లక్ష్మణ్‌రావు వారం క్రితం వచ్చి పరామర్శిండమే కాకుండా ఆ మృతునికి కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఒక కార్యకర్త ఆపదలో ఉన్నాడని తెలియగానే నేనున్నానంటూ జడ్పిటిసి మా తిమ్మాపూర్ బిఆర్ఎస్ కుటుంబ సభ్యుడు భీమరి దేవయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నటువంటి జడ్పిటిసికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, బొప్పాపూర్ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ అందె సుభాష్, వరద సతీష్, గుండ్ల రాజయ్య, గడ్డి సురేష్, దండు సాయి, భీమరి హనుమయ్య, కోలకాని శంకరయ్య పాల్గొన్నారు.

# సింగరేణిని కాపాడుకుందాం

## టీబీజీకేఎస్ నేత మిర్యాల రాజిరెడ్డి పిలుపు



**గోదావరిఖని, ఏప్రిల్ 24, (జనంసాక్షి) :** కన్నతల్లి లాంటి సింగరేణి కాపాడుకోవడానికి కార్మిక వర్గం కొదమసింహాలై కదిలిరావాలని టీబీజీకేఎస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిరియాల రాజిరెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం గోదావరిఖనిలోని కొప్పుల లక్ష్మీరాజం సభా ప్రాంగణంలో జరిగిన టీబీజీకేఎస్ రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలోని కొత్త బొగ్గు బ్లాకులను వేలం ప్రక్రియ ద్వారా కాకుండా, బొగ్గు ఉత్పత్తిలో 134 సంవత్సరాల అనుభవం కలిగిన సింగరేణి సంస్థ నిర్వహణలోనే బొగ్గు తవ్వకాలు జరిపే విధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పనిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త బొగ్గు బ్లాకులను ప్రారంభించి తెలంగాణ బిడ్డలకు శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ వినియోగించే యంత్ర సామాగ్రి, పనిముట్లను తయారు చేసే పరిశ్రమలను నెలకొల్పే విధంగా కోల్ బెల్ట్ ఏరియా యువతను తీర్మానాలను సభికులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అంతకుముందు టీబీజీకేఎస్ జెండాను సమావేశ ప్రాంగణంలో యూనియన్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిరియాల రాజిరెడ్డి ఎగరవేశారు.తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నిర్మాణంలో, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పనిచేస్తూ అమరులైన కార్మిక నాయకులు 13 మందికి యూనియన్ ప్రతినిధులు ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా తెలంగాణలో అమరులైన ఉద్యమకారుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన స్మారక స్థూపం వద్ద యూనియన్ నాయకులు, కార్మికులు పూలు చల్లి ఘనంగా నివాళులు అర్పించారు. సభలో కళాకారులు బల్లి సురేందర్, మల్లేష్ ఆధ్వర్యంలో ఉద్యమ గీతాలను ఆలాపించి సబికులను ఉత్తేజపరిచారు. వేదికపై కార్మిక నాయకులు నూనె కొమురయ్య,మాదాసి రామమూర్తి,పర్లపల్లి రవి, మల్రాజు శ్రీనివాసరావు,మేడిపల్లి సంపత్, పెట్టెం లక్ష్మణ్, వడ్డేపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, బడితలసమ్మయ్య వీరభద్రం, తుమ్మ శ్రీనివాసరావు, నాగెల్లి వెంకటేష్, బడికల సంపత్, జాహిద్ పాషా, కాపు కృష్ణ, మంగీలాల్, ఎల్ వెంకటేష్, కె సురేందర్ రెడ్డి, నాగెల్లి సాంబయ్య, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, ఓ రాజశేఖర్, జె.రవీందర్, బండి రమేష్, చెల్ పూరి రత్నం అవినాష్ తుంగల రమేష్, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# బీఎంఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం



**గోదావరిఖని, ఏప్రిల్ 24, (జనంసాక్షి) :**బీఎంఎస్ కేంద్ర కార్యాలయంలో సింగరేణి కోల్మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.బుధవారం జరిగిన సమావేశానికి బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య పాల్గొని మాటాడుతూ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం అవిశ్రాంతంగా పోరాటం చేస్తామన్నారు.సింగరేణి వ్యాప్తంగా అపరిష్కృతంగా ఉన్న వారసుల ఉద్యోగాలను పూర్తి చేయటానికి చర్యలు తీసుకోవాలని, మారు పేర్లు మార్పిడికి ఆదేశాలు జారీ చేయాలని, సొంతింటి పథకం అమలుకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.విజిలెన్స్ విచారణ పేరుతో కాలయాపన చేస్తున్న వారసుల ఉద్యోగాలను కల్పించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులై ఓసీపీ-5, జీడికే.2ఏ ఇంక్ల యిన్ సీనియర్ నాయకులు మడిపెద్ది నర్సింగం, సీనియర్ మోటార్ వెహికల్ డ్రైవర్ అన్నం సాయికిరణ్, జనరల్ మజ్దూర్ నాయకులకు సింగరేణి కోల్మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య కండువాలతో ఆహ్వానం పలికారు.కార్యక్రమంలో ఆర్జీ-1 ఉపాధ్యక్షులు ఆకుల హరిణ్, కమిటీ సభ్యులు మాదాసి రవీందర్, ట్రెజరర్ పోరండ్ల వెంకటేశం, పిట్ కమిటీ సభ్యులు తాట్ల లక్ష్మయ్య, పల్లె శ్రీనివాస్, నీలం శ్రీనివాస్, తుమ్మ గట్టయ్య, ఎల్లావుల కోటయ్య, కొప్పుల సత్యనారాయణ, బండారి శ్యాంసుందర్, కసిరెడ్డి నరసిం హులు, కేంద్ర సంఘ్ (బిఎంఎస్) తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తుల సంక్షేమం కోసమే రేణుక ఎల్లమ్మ దేవతల ప్రతిష్టాపన

## విరాళాలు అందించిన ప్రజాప్రతినిధులు



**వీణవంక ఏప్రిల్ 24 (జనం సాక్షి)** వీణవంక మండలములోని పొతిరెడ్డి పల్లి గ్రామములో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ గౌడ కులస్తుల తోపాటు ఇదే గ్రామానికి చెందిన రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నేత పరి పాటి రవీందర్ రెడ్డి.పరిపాటి లక్ష్మారెడ్డి కుటుంబం సుమారు 20 లక్షలు రూపాయలు నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ గుడి గోపురంకు విరాళాలతో రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మించారు రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహొత్సవంలో భాగంగా రెండవ రోజైన బుధవారం వందలాది గౌడ కులస్తుల ఆధ్వర్యములో వేద పండితుల మంత్రోచ్చాల మధ్య డప్పు వాయిద్యాల నడుమ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా హాజరై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ ఆశీస్సులతో రాబోయే కాలంలో వర్షాలు సమృద్ధి కురిసి వ్యవసాయ రైతులు పాడిపంటలు పండి గౌడ కులస్తుల సుభిక్షంగా ఉండాలన్నారు.వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామములో ఇటీవల నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవాలయములో బుధవారం ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహొత్సవం సందర్భంగా గౌడ కులస్తుల కోరిక మేరకు ఒక లక్షా పదహారు వేయిల ఒక వంద పదహారులు రూపాయలు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ ఒ డితల ప్రణవ్ బాబు విరాళం అందిస్తారని మండల కాంగ్రెస్ నాయకుడు మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి ఆయన పక్షాన మహొత్సవానికి హాజరై ప్రకటించారు. ఈకార్య క్రమంలో గ్రామ గౌడ కులస్తుల తో వివిధ గ్రామల గౌడ కులస్తుల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పని వేళలను మార్చాలని సీఅండ్ ఎండీకి వినతి



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 24 (జనంసాక్షి) :**ఎండ తీవ్రతను దృష్టిలో ఓసీపీ-3 ప్రాజెక్టు పని వేళలను మార్చాలని సీఅండ్ ఎండీ ఎన్. బలరాం కి ఐఎన్ టియూసి ఆర్జీ-2 ఉపాధ్యక్షుడు కొత్త సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. దీనిలో భాగంగా క్యాంటీన్లో కార్మికులందరికీ భోజనాలు ఏర్పాటు చేయాలని, దీనికి వెంటనే స్పందించి రేపటి నుండి భోజనాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల ఆర్యోగ దృష్ట్యా ఎండ తీవ్రత వల్ల పని వేళలను మార్చాలని కోరారు. అత్యధిక ఉత్పత్తి, అత్యధిక డిస్పాచ్ అయిన సందర్భంగా కార్మికులందరికీ బంగారు నాణెం బహుమతిగా ఇవ్వాలని, ఓసిపి-3 సిహెచ్ పి, ఫైవ్ వింక్ లైన్ వరకు రోడ్డును మరమ్మత్తు చేసి లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పోతన కాలనీ, 8వ కాలనీ కార్మికులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, బేస్ వర్క్ షాప్ లో ఈఓటీ, టైర్ హ్యాండిల్స్, డీజిల్ బోర్డర్స్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. దీనికి సీ అండ్ ఎండి వెంటనే స్పందించి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు ఎట్టెం కృష్ణ, ఎండి అక్రమ్, పీ. ప్రభాకర్, సలిగంటి రాములు, ఆకుల రాజయ్య, తోకల సమ్మయ్య ,ఉస్మాన్, ఇంద్రసేన, మోహన్ రెడ్డి, ఎలుకపెల్లి చేరాలు తదితరులు పాల్గొన్నారు

# సెంటినరీ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ సమస్యలు పరిష్కరిస్తాం

## షాపింగ్ కాంప్లెక్స్ ను స్వయంగా పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు



**రామగిరి, (జనం సాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండల కేంద్రము మంథని- పెద్దపల్లి ప్రధాన రహదారి లోని సెంటినరీ కాలనీ వివిధ షాపుల యాజ మానులు రోడ్డు పనులు విస్తరణ జరుగుతున్నందున రోడ్డు ఏత్తుగా ఉన్నందున షాపులు కిందికీ ఐనందున షాపులు ఎత్తు పెంచుకోనుటకు మరియు విద్యుత్తు లైన్ ను షాపులకు అడ్డులేకుండా మార్చుటకు సింగరేణి RG- 3 జీయం సుధాకర్ రావు తో ఫోన్ మాట్లాడి వారి వారి షాపులకు అనుమతి ఇవ్వాలని జియం ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ షాపు ల యాజమానులు మంత్రి కి శాలువాతో సన్మానం చేశారు మంత్రి వెంట రామగిరి ఎంపీపీ ఆరేల్లి దేవక్క కొమురయ్య కాంగ్రెసు నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ వనం రాంచందర్రావు,ప్రచార కమిటీ చైర్మన్,ముస్త్యాల శ్రీనివాస్ మంథని అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, మంథని అసెంబ్లీ యూత్ ఉపాధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం తదితరులు పాల్గోన్నారు.

# మేడే ఉత్సవాలకు కార్మికులంతా కదిలి రావాలి




**మంథని, (జనంసాక్షి) :** మే 1న కార్మిక దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే మేడే ఉత్సవాలకు మంథని నియోజకవర్గ పరిధిలోని కార్మికులంతా కదిలి రావాలని గౌతమి కార్మిక సంఘం వ్యవస్థాపకులు కొండేల మారుతి కోరారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు పరిష్కరించుకునేందుకు ఐక్యమత్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ వాటి పట్ల కార్మికులకు అవగాహన లేకపోవడంతో అవి దరి చేరడం లేదని ఆయన పేర్కొన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ చెందిన బ్రహ్మా%శీ% స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులచే కార్మికుల దినోత్సవం రోజున ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించనునట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్మిక సంఘాల శంకర్, తాటి బుచ్చన్న గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం

## 'కృష్ణవేణి' వికాస్ జూనియర్ కళాశాల




**గోదావరిఖని, ఏప్రిల్ 24, (జనంసాక్షి)** :ప్రతి సంవత్సరం విడుదల అవుతున్న ఇంటర్మీడియెట్ ఫలితాల్లో స్టేట్ టాప్‌లో నిలుస్తున్న కృష్ణవేణి వికాస్ నియర్ కళాశాల ఈసారి కూడా రికార్డులు సృష్టి ంచింది. బుధవారం ప్రకటించిన ఇంటర్మీ డియట్ ఫలితాలలో గోదావరి ఖనిలోని కృష్ణవేణి వికాస్ విద్యార్థులు విజయ పరంపరను కొనసాగించారు. సెకండ్ ఇయర్ ఎంపీసీ విభాగంలో ఇ.నవ్యశ్రీ 990/1000, సీహెచ్.సాత్విక 983/1000, ఎ. అక్షితరెడ్డి 980/1000, ఎం.హన్సిక 980/1000,సెకండ్ ఇయర్ బైపిసి విభాగంలో బి.భా వనతేజస్వి 959/1000,సెకండ్ ఇయర్ సిఈసి విభాగంలో ఎస్.అభినయశ్రీ 914/1000. అదేవిధంగా ఫస్ట్ ఎంపీసీ విభాగంలో ఓ.యశ్వంత్ 465/470, ఆర్.మోక్షిత్ 456/470, ఎస్.రుషికేష్ 455/470, ఫస్ట్ ఇయర్ బైపిసి విభాగంలో ఎం.దీక్షిత్‌గౌడ్ 408/440, ఫస్ట్ ఇయర్ సీఈసీ విభాగంలో ఆర్.అక్షయ 450/500, తస్మియాఫాతిమా 440/500, ఎం.డి.సాహిల్ 437/500 బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మరోసారి విద్యార్థులు సత్తాచాటడంతో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ నాగండ్ల రవికుమార్, డైరెక్టర్ నాగండ్ల జమున, ప్రిన్సిపాల్ ఎం.వెంకన్న, అకాడమిక్ ప్రిన్సిపాల్ సందుపట్ల తిరుపతిరెడ్డి, కళాశాల అధ్యాపకులు అభినందించారు.ఆనందం వ్యక్తం చేశారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



**ముత్తారం (జనంసాక్షి )**తెలంగాణ రాష్ట్రం లో బుధవారం రోజున విడుదల చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ ఫలితాల్లో ముత్తారం కెజిబివి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియట్ ఫస్టియర్ సిఇసిలో 86.6శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, 449 మార్కులతో పి. రక్షిత మొదటిస్థాన ంలో నిలిచింది. ఫస్టియర్ ఎంపిహెచ్ డబ్ల్యూలో 88.2శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ఎస్. వరలక్ష్మి, సిహెచ్.సాత్విక, ఎ.అమ హల్యలు 471 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. అదేవిధంగా సెకండియర్ సిఇసిలో 78.26శాతం విద్యార్థులు ఉత్తీర్ణ త సాధించగా, టి.రజిత 952 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా సెకండియర్ ఎంపిహెచ్ డబ్ల్యూలో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధింగా, ఎం.శ్రావ్య 969 మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది. ఆల్ ఓవర్ కళాశాలలో 89శా తం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటారు. సెకండియర్ సిఇసిలో బి. రశ్మిత 674, హెచ్ఇసిలో కె.రాము 595, ఎంపిసి సెకండియర్లో జి. అభిలాష్ 811చ కె. సుస్మిత 793, బైపిసి సెకండియర్ లో ఎన్. సంధ్య రాణి 809, ఎ. విష్ణమాచారి 801 మార్కులు సాధించారు. ఓవరాల్గా సెకండియర్ లో 58శాతం, ఫస్టియర్ లో 25 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా దరియాపూర్ మోడల్ స్కూల్లోని జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎంపిసి ఫస్టియర్లో గూట్ల అశ్విత 450, రాపల్లి శ్రావణి 445, సెకండియర్ లో పత్తి అనిల్ రెడ్డి ఎంపిసిలో 955 మార్కులు సాధించారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మంచి పౌరులుగా ఎదగాలి
## రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్




**గోదావరిఖని, ఏప్రిల్ 24, (జనంసాక్షి) :** గీతాంజలి హైస్కూల్‌లో ప్రీ ప్రైమరీ చిన్నా రులకు గ్రాడ్యుయేషన్-డే కల్చరల్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు.బుధవారం జరి గిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామ గుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ హాజరై విద్యార్థులను ఆశీర్వదిసూ ..పట్టుదలతో చదివితే సాధించలేనిది ఏమీ లేదంటూ..విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగిన భావిభారత పౌరులుగా ఎదగాలని ఆశీర్వదించారు.ఎవరు ఓటమితో కృంగిపో కూడదని..ఓటమి విజయానికి తొలిమెట్టు అంటూ విద్యార్థులను ఉ పాఠశాలలో నేటి విద్యార్థులకు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా మోటివేషన్ క్లాసులు యాజమాన్యం నిర్వహించాలని సూచించారు.కార్యక్రమంలో యూకేజీ విద్యార్థులు ప్రీ ప్రైమరీ విద్యను ముగించుకొని ప్రైమరీకి ప్రవేశం పొందడం ఐదవ తరగతి విద్యార్థులు ప్రైమరీ విద్యను పూర్తిచేసుకుని హైస్కూల్లోకి ప్రవేశం పొందారు.చదువులో మరింత రాణించాలని ఉత్సాహపరిస్తూ కాన్వకేషన్ సర్టిఫికెట్ ప్రదానం చేశారు.అలాగే విద్యార్థులు చేసిన పలు నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్, ట్రస్మ రామగుండం అధ్యక్షులు అదర్‌సండే సమ్మరావు, జిల్లా జనరల్ సెక్రెటరీ చందుపట్ల సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ కంది రవీందర్‌రెడ్డి ఆధ్వక్షతన జరిగింది.

# బిజెపిలో చేరిన ఎంపీటీసీలు

## బిసొంతగూటికి చేరిన లింగాపూర్ ఎంపీటీసీ



**శంకరపట్నం, ఏప్రిల్ 24(జనం సాక్షి):**బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎంపిటిసిలు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలో లింగాపూర్ ఎంపీటీసీ అంతం లతా రాజిరెడ్డి సొంత పార్టీకి, మెట్ పల్లి ఎంపిటిసి కొయ్యడ శోభారాణి కుమార్ యాదవ్ బిజెపి పార్టీలో చేరగా కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు లింగాపూర్ ఎంపీటీసీ శంకరపట్నం మండలంలోని లింగాపూర్ గ్రామ ఎంపీటీసీగా బిజెపి పార్టీ గుర్తుపై గెలిచిన అంతం లతా రాజిరెడ్డి కొన్ని నెలల క్రితం బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి తిరిగి సొంతగూటికి చేరినట్లు వెల్లడించారు. శంకరపట్నం మండలంలో భారతీయ జనతా పార్టీ ఆదరణ పెరిగిందని పార్ల మెంటు ఎన్నికల్లో రెండో సారి ఎంపీగా బండి సంజయ్ గెలుపు ఖాయ గా పార్టీ నాయకులు యు వత రైతులు ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడీ కృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్, ఎస్టి మోర్చ మండల అధ్యక్షులు బీజిలి సోల్లు అజయ్ వర్మ కొయ్యడ, కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఎల్లమ్మ తల్లి కళ్యాణ పత్రికను అందించిన గౌడ సంఘం ప్రతినిదులు



**ఎడపల్లి, ఏప్రిల్ 24 ( జనంసాక్షి ) :** ఈ నెల 26వ తేదీ నుండి మే ఒకటో తేదీ వం కు నిర్వహించే ఎడపల్లి మండల కేంద్ర ంలోని రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మ హోత్సవ వేడుకలకు హాజరుకావాలని గు రువా బుధవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ఎడపల్లి గ్రామ గౌడ సంఘం ప్రతినిధులు కలిశారు. ఈ మేరకు ఈనెల 30వ తేదీన కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే హాజర వుతారని కాడ సంఘం ప్రతినిధులు స్పష్టం చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నట రాజు గౌడ్, ఎల్లా గౌడ్, అశోక్ గౌడ్ తో పాటు ఎడపల్లి మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావ్ తదితరులు ఉన్నారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాలలో విజేత విద్యార్థుల విజయభేరి



**బోధన్, ఏప్రిల్ 24 ( జనంసాక్షి ) :** ఇంటర్ పరీక్ష ఫలితాలలో బోధన్ పట్టణంలోని విజేత కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు.



## తీపి ఎల్లమ్మ ఆలయంలో అభిషేకం అన్నదానం



**ఎడపల్లి, ఏప్రిల్ 24 ( జనంసాక్షి )** : ఎడపల్లి మండల కేంద్రంలోని తీపి ఎల్లమ్మ ఆలయంలో బుధవారం కౌండిన్య గౌడ సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో అభిషేకంను నిర్వహించడంతో పాటు అన్నదానంను సైతం నిర్వహించారు. ఈ మేరకు గ్రామ పురోహితుడు సాంబ మహారాజ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాన్ని నిర్వహించారు. ఈ మేరకు అమ్మవారికి నూతన వస్త్రాలను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బంజ కామప్ప అందించారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య గౌడ సంఘం ప్రతినిధులు నటరాజు గౌడ్, అంజా గౌడ్, అశోక్ గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధి జనగం మోహన్ రెడ్డి, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## డ్రాయింగ్ పరీక్ష ఫలితాల్లో గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ డ్రాయింగ్, టైలరింగ్ లోయర్ గ్రేడ్ పరీక్షలలో బోధన్ మండలం నుండి ఈ సంవత్సరం అధిక సంఖ్యలో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అందులో బెల్లాల్ సమీపంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయి ఉత్తీర్ణత సాధించారు. తేజ డ్రాయింగ్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు ప్రముఖ చిత్రకళ బోధకులు లక్ష్మణ్ గురుకుల విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. అందులో రవితేజ, చరణ్ తేజ్, రాము, అజిత్ కుమార్ ఉత్తీర్ణత సాధించారు. డ్రాయింగ్ హయ్యర్ గ్రేడ్ పరీక్షలో అవంతిక, టైలరింగ్ లోయర్ గ్రేడ్ పరీక్షలో స్రవంతి ఉత్తీర్ణత అయ్యారని తేజ డ్రాయింగ్ ఇన్స్టిట్యూట్ చిత్రకళ బోధకులు లక్ష్మణ్ తెలిపారు. ప్రతి సంవత్సరం డ్రాయింగ్, టైలరింగ్ పరీక్షలకు హాజరయ్యే వారికి ఈ శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## బిజెపి అభ్యర్థి తరపున మూడవ సెట్ వేసిన నాయకులు



**బోధన్, ఏప్రిల్ 24 ( జనంసాక్షి ) :** నిజా మా బాద్ లోక్ సభ నియో జకవర్గ బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్ తర పున బుధవారం 3వ సెట్ నామినేషన్ ను దా ఖలు చేసి అనంతరం ఫారం మరియు ఫారం పత్రాలను రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతుకు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, భోగ శ్రావణి, స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.